# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 28, జూన్ 2023 | 8 పేజీలు


## ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి సభకు ఆహ్వానించాలి




... పెంచికల్‌పేట్‌లో కార్యకర్తలతో సమావేశం

**ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి కేసిఆర్ బహిరంగ సభకు ఇంటింటికి వెళ్లి ప్రతీ ఒక్కరిని ఆహ్వానించాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. మన జిల్లా నుండే పోడు పట్టాలు పంపిణి కార్యక్రమం చేపట్టడం గర్వించదగ్గ విషయమని, నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించేలా కార్యాచరణ చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

# వంగిన విద్యుత్ స్థంభాలు... క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు



**పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు**

**భయాందోళనలో రైతన్నలు**




2 లో..


**కుభీర్, ప్రభాతవార్త :** కుభీర్ మండల కేంద్రంలో ఎల్లమ్మగుడి దగ్గర గల 11కెబి, ఎల్‌టి లైన్లు వ్యవసాయానికి సరఫరా చేసే మొత్తం కూడా స్థంభాలు 70 శాతం వంగిపోవడం లైన్లన్నీ కూడా లూజ్ కావడం కొన్ని సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్థంభం నుంచి స్థంభం వరకు 150 మీటర్ల దూరం ఉండడం కారణంగా స్థంభాలు వంగడం, లైన్లు లూజ్ కావడంతో వ్యవసాయ క్షేత్రానికి అందించే విద్యుత్‌లో అంతరాయం ఏర్పడడం సరిగ్గా పంటలు పండించే సమయంలో కరెంటు సరఫరా ఉండకపోవడంతో, కిందికి వేలాడే విద్యుత్ తీగలతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.




వివరాలు 2 లో..


# ప్రజల భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

## రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర డీజిపి అంజనీ కుమార్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ పాల్గొన్నారు. డీజిపి ప్రధానంగా రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి ప ఓలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డీజిపి మాట్లాడుతూ ప్రజల భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. నిసేధిత మత్తు పదార్థాల విషయంలో ప్రత్యేక దృష్టి కనబరచాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషిచేయాలని పేర్కొన్నారు. కేసుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నరో వివరిస్తూ ప్రజను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్


2లో...


## గురుకుల టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**టీఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొహపత్ రావు**

**జైనూర్ ,ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు సమస్యలు పరిష్కరించాలని టీఎఫ్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు గురుకుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న పోరాట కార్యక్రమంలో భాగమే..













# వంగిన విద్యుత్ స్థంభాలు క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు

కుభీర్, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** కుభీర్ మండల కేంద్రంలో ఎల్లమ్మగుడి దగ్గర గల 11కెవి, ఎల్‌టి లైన్లు వ్యవసాయానికి సరఫరా చేసే మొత్తం కూడా స్థంభాలు 70 శాతం వంగిపోవడం లైన్లన్నీ కూడా లూజ్ కావడం కొన్ని సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్థంభం నుంచి స్థంభం వరకు 150 మీటర్ల దూరం ఉండడం కారణంగా స్థంభాలు వంగడం, లైన్లు లూజ్ కావడంతో వ్యవసాయ క్షేత్రానికి అందించే విద్యుత్‌లో అంతరాయం ఏర్పడడం సరిగ్గా పంటలు పండించే సమయంలో కరెంటు సరఫరా ఉండకపోవడంతో, కిందికి వేలాడే విద్యుత్ తీగలతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వ్యవసాయక్షేత్రంలో పనులు చేయాలంటే తీగలు కిందికి వేలాడడం కారణంగా ప్రాణాలు కోల్పోతారని భయంతో ఇబ్బంది పడుతూ ప్రాణాలను గుప్పిట్లో ఉంచుకుని గడుపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. ఇలా చాలా వరకు కుభీర్ మండలంలో 11 కెవి, చాలా ఎల్టి లైన్లు దారుణమైన పరిస్థితిలో ఉన్నాయని, ప్రభుత్వం చాలా సందర్భాలలో ప్రకృతి వైపరీత్యాల వలన స్థంభాలు విరిగిపోయి లైన్లో కూలిపోయిన సదర్భాలు కూడా ఉన్నాయి. స్థంభాలలో, లైన్లు సరిచేయకపోవడం కుభీర్ మండలం అతిపెద్ద మండలం కారణంగా ఎక్కువ గ్రామాలు ఉండడంతో విద్యుత్ సిబ్బంది కొరత వలన ఒకే సబ్‌స్టేషన్ సేవలు సరిపోకపోవడం కూడా కారణమే. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యుత్‌లైన్లు అదేవిధంగా స్థంభాలను సరిచేసి రైతులను ఆదుకోవాలని ఈ విధంగా రైతులు కోరుతున్నారు. కొందరు విద్యుత్ అధికారులు అందుబాటులో ఉండకపోవడం, భైంసా నుంచి డ్యూటీ చేయడం, అదేవిధంగా ఎన్నిసార్లు విన్నవించినా నిర్లక్ష్యం చేయడంతో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు



మండిపడుతున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఇలాంటి సమస్యలు ఎదురవకుండా పరిష్కరిస్తారని రైతులు ఎదురుచూస్తున్నారు.

# ప్రజల భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** రాష్ట్ర డీజీపి అంజనీ కుమార్ మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుండి జిల్లా ఎస్పీ కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ పాల్గొన్నారు. డీజీపి ప్రధానంగా రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి ప ఓలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డీజిపి మాట్లాడుతూ ప్రజల భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని పోలీసు అధికారులకు తెలిపారు. నిసేధిత మత్తు పదార్థాల విషయంలో ప్రత్యేక దృష్టి కనబరచాలని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషిచేయాలని పేర్కొన్నారు. కేసుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిత్యం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నరో వివరిస్తూ ప్రజను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. మహిళలు, చిన్న ప ఇల్లపై అఘాయిత్యానికి పాల్పడే వారికి త్వరితగతిన చట్టపరంగా శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్,



సీఐలు సుధాకర్, పవన్‌కుమార్, రాణా ప్రతాప్, బుద్ద స్వామి , శ్రీనివాస్, సాదిక్ పాషా, ఆర్‌ఐలు భరత్ భూషన్, శ్రీనివాస్, ఎస్‌ఐలు దీకొండ రమేష్, మధుకర్, సందీప్, లావణ్య, డిపిఓ సిబ్బంది ఐటికోర్ సిబ్బంది , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గురుకుల టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

జైనూర్ ,ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు సమస్యలు



పరిష్కరించాలని టీఎఫ్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు గురుకుల సమస్యల పరిష్కారానికి తీసుకున్న పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 26,27వ తేదీల్లో నల్ల బ్యాడ్జిలు ధరించి భోజన విరామ సమ యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టం జరుగు తుందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కోట్నాక్ మోహపత్ రావు అన్నారు. నిరసన కార్యక్ర మంలో భాగంగా మంగళ వారం జైనూర్ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఉపాధ్యా యులకు కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహబ్బత్‌రావు, నిరంజన్, మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మహవత్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అన్ని గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులని వెంటనే బదిలీలు పదోన్నతలు చేపట్టాలని నెల 1వ తేదీన వేతనాల చెల్లించాలని, గురుకుల పాఠశాల ఉపాధ్యా యులకు పనిభారం అధికంగా ఉన్నందున వారికి పారిటి స్కేలు మంజూరు చేయాలని, గురు కులాల్లో పనిచేస్తున్న గెస్ట్, షార్ట్ టైం,ఔట్సోంగ్, కాంట్రాక్టు టీచర్లుకు 12 నెలల వేతనాలు చెల్లించాలని వారికి పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికై టీఎస్ యూటిఎఫ్ పోరాటానికి సిద్దంగా ఉన్నదని గతంలో సమయపాలనలో మార్పు రానివ్వండి పీఆర్సి సాధించుకోవడంలో కానివ్వండి టీఎస్ యూటిఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆషాడమాస
## గోరింటాకు వేడుకలు

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ కాపువాడలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం మహిళా కన్వీనర్ వేముల శారద, మహిళా ఇంచార్జి బింగి రమశ్రీ ఆధ్వర్యంలో పద్మశాలీ ఆడపడుచుల ఆషాడమాస గోరింటాకు వేడుకలు ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేశ్ నాగమణి దంపతులు, భాజపా కాగజ్‌నగర్ పట్టణ మహిళా



మోర్చా అధ్యక్షురాలు చిప్ప మౌనిక, కాపువాడ పద్మశాలీ మహిళా మణులు ఇరుకుల్ల జ్యోతి, బొద్దున శైలజ, తౌట పద్మ, కొంగ సుజాత, కొంగ వాణి, వేముల లావణ్య, బండి పార్వతి, గోమల రమ్య, బండి శ్రీలత, వంగరి సరిత, కొంగ స్వప్న, కొంగ విజయలక్ష్మి, దాసరి నిత్య, పద్మశాలీ సోదరీమణులందరితో కలిసి గోరింటాకు వేడుకలు జరుపుకున్నారు.

# ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆషాడమాస వేడుకలు

కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలోని మంగళవారం ఆషాడమాసన్ని పురస్కరింకుని ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గోరింటాకు కొమ్మలను మండపంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ఉంచి అక్కడి నుండి గోరింటాకు ఒకరికొకరు చేతులపై పెట్టుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు ప్రత్యేక డ్రెస్‌కోడ్‌ను ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారికి మహిళా



సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం పట్టణ మహిళా అధ్యక్షురాలు బండ భవాని మాట్లాడుతూ ఆషాడ మాస వేడుకలను పురస్కరించుకుని నిర్వహించిన గోరింటాకు వేడుకల వలన ఆత్మీయ సంబంధాలు పెరుగుతాయని ప్రేమానురాగాలు పెంపొందుతాయని ఈ సందర్బంగా అన్నారు. పలు వినోద కార్యక్రమాలు సైతం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షులు జయలక్ష్మి, జిల్లా సెక్రటరి గరిపెల్లి స్వాతి, జిల్లా ట్రెజరర్ యాంసాని నీలిమ, రాచకొండ విజయలక్ష్మి, కాగజ్‌నగర్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బండ భవాని, సెక్రటరి తూడూరు కవిత, ట్రెజరర్ కాసం శోభారాణి, గౌరవ అధ్యక్షురాలు కొలిపాక పూజ, కొలిపాక వినిత, చెలిమెలి ప్రశాంతి, కంభంపాటి రమ్య, రాచకొండ కావ్య, పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి సభకు ఆహ్వానించాలి

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి కేసిఆర్ బహిరంగ సభకు ఇంటింటికి వెళ్లి ప్రతీ ఒక్కరిని ఆహ్వానించాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. మన జిల్లా నుండే పోడు పట్టాలు పంపిణి కార్యక్రమం చేపట్టడం గర్వించదగ్గ విషయమని, నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించేలా కార్యాచరణ చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి కేసిఆర్ కుమ్రం భీం జిల్లాకు వస్తున్న శుభసందర్బంగా బహిరంగ సభకు ఏర్పాట్ల కోసం మండల నాయకులతో ఎమ్మెల్యే సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ పార్టీలో చేసిన బీజేపి, కాంగ్రెస్ నాయకులు

పెంచికల్‌పేట్ మండలంలోని కొండపల్లి, అగర్‌గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ,బీజేపి పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేశారు. వారందరికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.




# జామ్ రెసిడెన్షియల్ స్కూల్లో మొక్కలు నాటిన ఎంపిపి మహిపాల్‌రెడ్డి

**సారంగాపూర్, ప్రభాతవార్త :**
సారంగాపూర్ జామ్ రెసిడెన్షియల్ స్కూల్లో సోమవారం రోజున ఎంపిపి అట్ల మహి పాల్‌రెడ్డి మొక్కలు నాటారు. ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం కూరగాయ లలో పురుగుల మందు లు వాడటం వల్ల అధిక రోగాలు వస్తు న్నాయని, పెరుగుతున్న కాలుష్యం ఖరీదైన కూరగాయలను నివారిం చేందుకు కిచెన్ గార్డెన్ ఏర్పాటుచేసు కోవాలని ప్రజలకు ఎంపిపి అట్ల మహిపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిచెన్‌గార్డెన్ ఏర్పాటుచేయడం వలన ఇష్టమైన కూరగాయలు వేసు కోవచ్చు అని తెలిపారు. సేంద్రియ పోషకాలు అధికంగా కూరగాయలు ఇంటి ఆవరణలో ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసుకుంటే పోషక భద్రతను కాపాడు కోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరోజ, జాం పాఠశాల ప్రిన్సిపాల్ రామ కళ్యాణి, స్థానిక నాయకులు నారాయణ, ఏపివో లక్ష్మారెడ్డి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మేరా బూత్ సబ్సే మజ్బుత్ కార్యక్రమంలో పవార్ రామారావు పాటిల్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతాపార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని ఉద్దేశంతో మంగళవారం రోజు ఉదయం వర్చువల్‌గా జరిగిన ప్రధాని నరేంద్రమోడీ మేర బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ముధోల్ నియోజకవర్గం పవార్ రామారావు పాటిల్ పాల్గొన్నారు. నరేంద్రమోడీ సందేశాన్ని విన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత క్విజ్ పోటీల నిర్వహణ

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**



తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి జాతీయ ఆర్థిక అక్షరాస్యత క్విజ్ పోటీలు నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేసిన ఈ పోటీలకు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత తప్పనిసరి, అని విద్యార్థులు ఆర్థిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ ఆర్థిక మోసాల పట్ల జాగ్రత్త వహించాలని, విద్యార్థులు ఇరుగు పొరుగు వారికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పోటీకి మండలలోని 7 ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు భావన,అక్షిత ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోలీలకు ఎంపిక కాగా, కేజిబివి ఆసిఫాబాద్ విద్యార్థులు గంగా భవాని, అక్షయ రెండవ స్థానంలో జడ్పిఎస్ఎస్ జన్కాపూర్ విద్యార్థులు సిద్దేశ్వర్, సచిన్ మూడవ స్థానంలో నిలిచారు. ప్రథమ బహుమతి ఐదువేల రూపాయలు, ద్వితీయ బహుమతి నాలుగు వేలు, తృతీయ బహుమతి మూడు వేల రూపాయలు రిజర్వ్ బ్యాంక్ వారు అందజేస్తారని ఎల్డీఎమ్ హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం ప్రిన్సిపాల్‌తోపాటు యూనియన్ బ్యాంక్ అధికారి సంజీవ్, వివిధ పాఠశాలల గైడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు

**- ప్రజలు, రైతుల హర్షం**

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**
గత వారం రోజుల నుంచి నిర్మల్ జిల్లా కేంద్రంలో వర్షం కురియడంతో ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎండవేడిమికి తాళలేక పోయిన ప్రజలు వర్షాలు ప్రతీరోజు కురియడంతో ఇటు ప్రజలే కాకుండా రైతులు కూడా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు మండలాల వారీగా ఇలా ఉన్నాయి. కుభీర్‌లో 14.3 మి.మీ, తానూర్‌లో 12.4 మి.మీ, బాసరలో 9.2, ముధోల్‌లో 12.2, భైంసాలో 10.2, కుంటాలలో 22.6, నర్సాపూర్(జి)లో 15.6, లోకేశ్వరంలో 20.2, దిలావర్‌పూర్‌లో 17.2, సారంగాపూర్‌లో 10.2, నిర్మల్‌లో 8.8, నిర్మల్ రూరల్‌లో 9.6, సోన్‌లో 10.4, లక్ష్మణచాందలో 11.2, చాచడలో 8.4, పెంబిలో 25.4, ఖానాపూర్‌లో 14.2, కడెం పెద్దూర్‌లో 20.6 దస్తురాబాద్‌లలో 17.2 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం మీదగా నిర్మల్ జిల్లాలోని పలు మండలాల్లో నమోదైన వర్షపాతం 14.2 శాతంగా ఉందని అధికారులు తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం తెలిపిన మంత్రి కేటిఆర్

**- ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రమేష్‌బాబు**

**వేములవాడ, ప్రభాతవార్త :**



వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి, బిఆర్ఎస్ పార్టీ మరో విజయానికి తన సంపూర్ణ సహకారాన్ని తెలిపిన మంత్రి కేటిఆర్‌కు ఎమ్మెల్యే రమేష్‌బాబు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం మంత్రి కేటిఆర్‌తో నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే రమేష్‌బాబు చర్చించారు. నియోజకవర్గంలో ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాలను ఆగస్టు చివరిలోపు, కొత్త వాటిని జులై మాసంలో ప్రారంభం చేసుకోవడంపైన మంత్రి ఆదేశాలను ఇతర మంత్రులకు, జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడి కట్టుదిట్టం చేశారు. వీటిలో ముంపు గ్రామాల సమస్య, కలికోట సూరమ్మ ఎత్తిపోతల పథకం, 5 కోట్లతో వివిధ పెండింగ్ రోడ్లు, (మంగలపల్లి రోడ్డు, ఈదు లింగంపేట్ బైపాస్ రోడ్డు, తక్కెళ్లపల్లి-మన్నెంగూడెం రోడ్డు, మల్యాలల లింకురోడ్డు), కోనరావుపేట మండలం మామిడిపలిల , బావుసాయిపేట-వెంకటరావుపేట మధ్య బ్రిడ్జిలు తాండ్రియాల్-గోవిందారం డబుల్ రోడ్డు, మోహనరావుపేట-దేశాయిపేట డబుల్ రోడ్డు, ప్రతి గ్రామానికి 30 లక్షల ఎస్‌డిఎఫ్‌లు ఉన్నాయి. జులై మాసంలో 4,800 డబుల్ బెడ్‌రూం ఇండ్లలో భాగంగా వేములవాడ పట్టణానికి 400 మందికి పట్టాలు, ఇళ్లు మరియు 800 మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మొత్తం 1200 కుటుంబాలకు ఇంటి సమస్యను తీర్చాలని నిర్ణయించారు. సీఎం కేసీఆర్ దేశాల మేరకు 1100 దళితబంధును అత్యంత పారదర్శకంగా అమలు చేయాలని మంత్రి కోరారు. త్వరలో 100 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, భూమిపూజలకు మంత్రి ఆమోదం తెలిపారు. వీటన్నింటితో పాటు సీఎం ఆదేశాలకు అనుగుణంగా వేములవాడ నియోజకవర్గంలో పార్టీని పటిష్టం చేసి ఎన్నికల్లో మరోసారి విజయానికి అన్ని కార్యక్రమాలు ముందుండి నిర్వహించాలని కోరారు.

# నిర్మల్ వార్త

## ఉపాధి నర్సరీని పరిశీలించిన ఎంపిడివో

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండలంలోని రాంటెక్ గ్రామంలో గల గ్రామ ఉపాధి హామీ నర్సరీని మండలం ఎంపిడివో సురేష్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. మొక్కల పెంపకాన్ని పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ముధోల్ మండల కేంద్రంలోని ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఇంకుడు గుంత నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపివో శిరీష, నాయకులు భుజంగ్‌రావు, ఈజీఎస్ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త కలెక్టర్ కార్యాలయానికి బస్సు సౌకర్యం కల్పించాలి

**- పిడిఎస్‌యు, ఏఐఎస్‌బి**

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**



ఇటీవల నూతనంగా ప్రారంభించిన ఎల్లపెల్లి సమీపంలో గల సమీకృత కలెక్టరేట్ కార్యాలయం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. విద్యార్థులు, ప్రజలు తమ సమస్యలను విన్నవించడానికి కలెక్టర్ కార్యాలయానికి రావడానికి దూరం కావడంతో ప్రజలకు ప్రయాణభారం, ఆర్థికభారం అవ్వడం వలన ఇబ్బందులకు గురవుతున్నారని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్, ఏఐఎస్‌బి రాష్ట్ర కార్యదర్శి జెవారే రాహుల్‌లు పేర్కొన్నారు. కావున ప్రతీ రోజు ప్రజలు ఏదో ఒక సమస్యతో ఇబ్బందులు పడుతుంటారని, వాటి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయానికి రావాలంటే దూరభారమే కాకుండా ఆటోలలో రావాలంటే ఆర్థికభారం పడుతుందని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి నూతన కలెక్టర్ కార్యాలయం వరకు బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు దిగంబర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సందేశాన్ని తిలకించిన బిజెపి నాయకులు

**చందుర్తి, ప్రభాతవార్త :**
భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ప్రసంగాన్ని చందుర్తి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి నర్సింగాపూర్ గ్రామంలో వీక్షించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, నాయకులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, హన్మయ్యాచారి, పెరుక గంగరాజు, వంకాయల కార్తీక్, లోకోజు సతీష్, చింతకుంట సాగర్, పత్తిపాక శ్రీనివాస్, మటకం మల్లేశం, లక్కర్సు శశికుమార్, మేడిశెట్టి శ్రీహరి, సిరికొండ తిరుపతి, తిరుపతి నాయక్, దురిశెట్టి రాజు, ముకేష్, గడ్డం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డును అభివృద్ధి చేయని ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేస్తాడు

**-బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్**

మంచిర్యాల, ప్రభాతవార్త



మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగామంగళవారం ఉదయం బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మంచిర్యాల పట్టణంలోని 21 వ వార్డు ఎల్ఐసి కాలనీలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత 9సంవత్సరాల పాలనలో పేద ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు సాధించిన విజయాల పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దివాకర్ రావు నివాసం ఉండే వార్డులో డ్రైనేజ్ వ్యవస్థ సరిగాలేక చిన్నపాటి వర్షానికే డ్రైనేజ్ నీరు రోడ్డు మీదకు చేరుతుందని అన్నారు. ఎమ్మెల్యే నివాసం ఉండే వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించని ఎమ్మెల్యే మంచిర్యాల నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటి నుండి డ్రైనేజ్ నీరు రోడ్ల మీదకు చేరకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ వార్డులో అనేక మంది పేద ప్రజలు ఎన్నో సంవత్సరాలలో అద్దెకు ఉండే ఈ వార్డులో ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూం ఇండ్లు రాలేదు. గత ఎన్నికల సమయంలో అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తామని పేద ప్రజలను ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి అవాస యోజన కింద దేశమంతటా ఇండ్లు కట్టిస్తూ ఉంటే మన రాష్ట్రంలో పేద ప్రజలకు ఇండ్లు అందకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తేనే అర్హులైన పేద ప్రజలందరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తామని రఘునాథ్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పెద్దపల్లి పురుషోత్తం, రజనిష్ జైన్, ముచ్చకుర్తి కిషోర్, బొద్దున మల్లేష్, బండి మల్లికార్జున్, ముదాం మల్లేష్, బోయిని హరికృష్ణ, కంకణాల సతీష్, పల్లికొండ లక్ష్మణ్, శ్రీరామోజు సత్యం, కంచర్ల శ్రీకాంత్, బుమేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల కొరకు ఎంపిక పోటీలు

**-జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి**

మంచిర్యాల ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హకీంపేట్ ఆదిలాబాద్, కరీంనగర్ క్రీడా పాఠశాలలో 4,5 తరగతులలో ప్రవేశాల కొరకు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి.శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మండల, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు ప్రతి తరగతికి 20 మంది బాలురు, 20 మంది బాలికలను పంపించడం జరుగుతుందని, మండల స్థాయి ఎంపిక పోటీలు మండల విద్యాధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 4వ తరగతి కొరకు అభ్యర్థులు 2014 సెప్టెంబర్ 1నుండి 2015 ఆగస్టు 31, 5వ తరగతి కొరకు అభ్యర్థులు 2013 సెప్టెంమర్ 1 నుండి 2014 ఆగస్టు 31, 5వ తరగతి కొరకు అభ్యర్థులు 2013 సెప్టెంబర్ 1 నుండి 2014 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలని, మండల స్థాయిలో ఎంపికలు జూలై 1 నుండి 5వ వరకు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంపికైన అభ్యర్థులకు జూలై 12, 13 తేదీలలో జిల్లా స్థాయి ఎంపికలు జరుగుతాయని తెలిపారు. మండల స్థాయిలో ప్రతి తరగతి 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేసి, జిల్లా స్థాయిలో ప్రతి తరగతికి 20 మంది బాలురు, 20 మంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిచండం జరుగుతుందని, జూలై 25వ తేదీన రాష్ట్ర స్థాయి ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని, 24వ తేదీలోగా రాష్ట్రస్థాయిలో పేరు నమోదు చేసుకోవలసి ఉంటుందని తెలిపారు. మండల, జిల్లా స్థాయి పోటీలకు అభ్యర్థులు తాము చదువుతున్న పాఠశాల నుండి వయసు, విద్యార్హత ధ్రువపత్రాలు, జనన ధ్రువీకరణ పత్రం, 10 పాస్‌ఫోటో సైజ్ ఫోటోలు, అభ్యర్థులు ఆయా తరగతుల ప్రోగ్రెస్ రిపోర్టులు, ఆధార్ కార్డు, కులధ్రువీకరణ పత్రం ఒరిజినల్స్‌తో పాటు ఒక జత జిరాక్స్ ప్రజలను తీసుకురావాలని తెలిపారు. జిల్లా, రాష్ట్ర స్థాయి ఎంపిక కొరకు ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లైయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్‌జంప్, రన్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, 1కె.జి.మెడిసిన్ బాల్ పుట్, 800 మీటర్ల రన్, వయస్సు ధ్రువీకరణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు మండల స్థాయి పోటీలలో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలి

**-బెల్లంపల్లి ఏసిపి సదయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



రాబోవు బక్రీద్, తొలి ఏకాదశి, బోనాల జాతర పండుగ సందర్భంగా ముస్లిం,హిందూ మత పెద్దలతో తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ ఆవరనలో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ సదయ్య మాట్లాడుతూ బక్రీద్, తొలిఏకాదశి, బోనాల జాతర పండుగలను ప్రశాంతమైన వాతావరనంలో నిర్వహించుకోవడానికి ముస్లిం, హిందూ మత పెద్దల సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధ నిషేధించడం జరిగిందని తెలిపారు. గోవధ చేసే వారిపై గోవులను అక్రమంగా రవానా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగను నిర్వహించుకోవాలని, అన్ని కులాల మతాల పండుగ పర్వదినాలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, మత సామరస్యం గురించి ప్రతి ఒక్కరు పాటుపడాలని తెలిపారు. బక్రీద్, తొలిఏకాదశి, బోనాల జాతర పండుగలలో సమసయలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన ఏర్పాటు చేస్తామన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షనలు ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు. పుకార్లను సృష్టించి ఎవరైనా పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి రూరల్ సిఐ రాజ్ కుమార్ గౌడ్, బెల్లంపల్లి టౌన్ ఇన్స్‌పెక్టర్ శంకరయ్య, మత పెద్దలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ వేడుకలపై నిషేధం లేదు

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులు గనులపై మైసమ్మ వేడుకలు నిర్వహించుకోవడానికి ఎలాంటి నిషేధం లేదని శ్రీరాంపూర్ జియం. బి.సంజీవ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏరియాలోని గనులు, విభాగాలలో కొంతమంది ఉద్యోగులు మద్యం, మత్తు పానీయాలు సేవిస్తున్నట్లు అధికారుల దృష్టికి రావడంతో మైన్స్ రూల్స్ 1955 ప్రకారం గనులు, విభాగాలలో మద్యం, మత్తుపానీయాలు సేవించకూడదని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ నిషేధం విధించినట్లుగా ప్రచారం చేస్తున్నారని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బ తీయడానికి ఉద్దేశించినది కాదన్నారు. ఉద్యోగులు చేసుకునే మైసమ్మ వేడుకలకు ఎటువంటి నిషేధం విధించబడలేదని, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు గమనించాలని కోరారు.



# మంచిర్యాల వార్త



# బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**-బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని నెలకొని ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ అన్నారు. బెల్లంపల్లి పాదయాత్రలో భాగంగా 12వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పట్టనంలో గంగ నీరు ఎక్కడ రావడం లేదని, డ్రైనీజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీని ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటునారని అన్నారు. పేదవారు ఇల్లు లేక అద్దె గదులలో ఉంటూ అద్దె కట్టలేని స్థితిలో ఇబ్బందులకు గురువతున్నారని వీరికి వెంటనే డబుల్ బెడన రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. అర్హులైన వారు రేషన్ కార్డులను, వృద్దాప్య పెన్షన్లకు, విడో పెన్షన్లకు దరఖాస్తూ చేసుకున్న వారికి ఇప్పటివరకు ఇవ్వలేదని వారికి వెంటనే ఇవ్వాలని కోరారు. బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులు తిరిగి స్థానిక సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకొని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై కార్యచరణ రూపొందించుకొని ధర్నా కూడా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి డిఆర్ శ్రీధర్, సహాయ కార్యదర్శి బియ్యాల ఉపేందర్, బికేయం యు.నాయకులు అక్కపెల్లి బాపు, గుండ చంద్రమాణిక్యం, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు వెల్తురు శంకర్, ఏఐవైఎఫ్ నాయకులు కొంకుల రాజేష్, నాయకులు పులిపాక స్వామి దాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-డి.వై.ఎస్.ఈ(సివిల్) జయప్రకాష్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



స్వచ్ఛత పక్వాడా కార్యక్రమంలో భాగంగాసివిల్ డిపార్ట్‌మెంట్ వారి ఆధ్వర్యంలో జెడ్పి గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా డి.వై.ఎస్ఈ(సివిల్) జయప్రకాష్ ఉద్యోగులతో కలిసి జెడ్పి గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో ఉన్న చెత్తను పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినట్లయితే ఎటువంటి వ్యాధులకు గురికాండు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ కె.పి.డివైఎస్ ఈ(సివిల్) శ్రీధర్, జేఈ (సివిల్) దేవి కుమార్, సీనియర్ సూపర్‌వైజర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఈనెల 30వ తేదిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఆసిఫాబాదన జిల్లా కేంద్రానికి రానున్నారని ఇట్టి సభకు ప్రతీ ఒక కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఆహ్వానించాలని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి చేప డుతున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. మన జిల్లా నుండే పోడు పట్టాలు పంపిణి కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయమని నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఇట్టి సభకు తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పంద్రం పుష్పలత, కోఆప్షన్ సభ్యులు బషారత్ ఖాన్, పీఏసిఎస్ చైర్మన్ ఓం ప్రకాష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ డోకె వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడా సకారం, ఇస్తారి, సర్పంచ్‌లు రవి, శేఖర్, శంకర్, ఎంపిటిసి, లంగారి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కోంద్ర నరేందర్ గౌడ్, రాజారామ్, రామకష్ణ, తెలంగాణ జావిద్, వడ్డేపల్లి శ్రీనివాస్, శేఖర్; ఇతర టీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా ఫైనాన్షియల్ లిటరసీ క్విజ్ పోటీలు

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర సర్‌సిల్క్‌లో ఆలిండియా ఫైనాన్షియల్ లిటరసి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎనిమిది పాఠశాల విద్యార్థులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భట్టుపల్లి విద్యార్థులు జి. ఈశ్వర్, ఏ.రామ్‌చరణ్ మొదటి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఈస్‌గాం నెం.5 మరియు మూడవ స్థానంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (న్యూ) నిలిచాయి. ఈ సందర్బంగా గెలిచిన విద్యార్థులకు కాగజ్‌నగర్ తెలంగాణ గ్రామణ బ్యాంకు మేనేజర్ ఈశ్వర్ విద్యార్థులకు బహుమతులను మరియు సర్టిఫికెట్లు అందజేశారు. మొదటి స్థానంలో నిలిచి వారికి రూ. 5వేలు, రెండవ స్థానంలో నిలిచిన వారికి రూ. 4 వేలు, మూడో స్థానంలో నిలిచిన వారికి రూ. 3 వేలు విద్యార్థుల అకౌంట్లలో జమచేయడం జరిగిందని మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, తూడురు నాగేశ్వర్‌రావు, దేవాజి, ఉపాధ్యాయులు కిషన్‌రావు, తిరుపతయ్య, రహుఫ్, రాఖీ, తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టు కుటుంబ సభ్యులందరికీ 20 లక్షల ప్రమాద భీమా సౌకర్యం

### -ప్రముఖ ఎన్నారై డాక్టర్ తోట రాంకుమార్

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టుందరికీ, వారి కుటుంబ సభ్యులకు 20 లక్షల ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పిస్తానని ప్రముఖ ఎన్నారై, సామాజిక సైనికుడు డాక్టర్ తోట రామ్ కుమార్ జర్నలిస్టు కుటుంబాలకు భరోసా కల్పించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియూడబ్ల్యుజేహెచ్ 143 నూతన కార్యవర్గం, సభ్యులు మంగళవారం టిఆర్‌కె కార్యాలయంలో రాంకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తోట రాంకుమార్ ఇటీవలే డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజాస్వామ్యానికి ప్రతీకలుగా కొనసాగుతున్న జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల కష్టసుఖాల్లో తనవంతు పాత్రను పోషిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ పట్టణానికి చెందిన సుమారు 60 మంది విలేకరులకు నివేశనా స్థలాలను గతంలో కేటాయించింది. అట్టి స్థలంలో జర్నలిస్టుల కాలనీ నిర్మాణానికి కార్యాచరణ రూపొందుతుంది. జర్నలిస్టుల కాలనీకి బోరుబావిని విరాళంగా తోట రామ్ కుమార్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లాయక్ పాషా మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకొని, పేదింటి ఆడబిడ్డలకు పెళ్లిళ్లకు ఆర్థికసాయం అందజేస్తూ, సామాజిక కార్యక్రమాల్లో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న తోట రాంకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక నరసయ్య, ఉపాధ్యక్షులు రేగుల రాంప్రసాద్, మహమ్మద్ ఆజీమ్ పాల్గొన్నారు.

## మేరా బూత్ సబ్సే మజ్‌బూత్

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మేరా బూత్ సబ్సే మజ్ బూత్ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మంగళవారం భాజపా కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యాక్షుడు ముత్త అశోక్‌కుమార్, తాలూకా కన్వీనర్ వీరబద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, భూత్ అధ్యక్షులు బూషగిరి శ్రీనివాస్, సభ్యులు జాడి మధుకర్, అనిల్, మాందాత సుదర్శన్, తాటి వెంకటేష్, అనిల్, రమేష్, రాజయ్య, శ్రీనివాస్, గురుదాస్, బూత్ అధ్యక్షుడు మహేశ్వర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :





కాగజ్‌నగర్ పట్టణం, మండల పరిధిలోని సర్‌సిల్క్ శిశుమందిర్ పాఠశాల, ఎంపిపిఎస్ పాఠశాల కోయ వాగు, కోయవాగులోని అంగన్వాడి, ఫాతిమాకాన్వెంట్ పాఠశాలతో పాటు ఆయా పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం కాగజ్‌నగర్ తహసీల్దార్ మునావర్ షరీఫ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది పరిశీలించారు. బాలభారతి పాఠశాలలోని పోలింగ్ కేంద్రం 49ని తహసీల్దార్ మునావర్ షరీఫ్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ , కుమ్రం భీం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణం మండల పరిధిలోని 106 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్‌తో పాటు వికలాంగులకు ర్యాంపులు, తదితర సౌకర్యాలను పరిశీలించి ఇట్టి నివేదికలను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు రఘునాథ్, ఎంఎ ఖాలిక్, ఆర్ఐ ముజావిర్, సూపర్‌వైజర్లు, విజయలక్ష్మి, లక్ష్మి, ప్రవీణ్, స్వేత,మండల రెవెన్యూ సర్వేయర్ బండి శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా జడ్పి వైస్ చైర్మన్

కాగజ్‌నగర్ రూరల్ ,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాంకు చెందిన సీనియర్ కార్యకర్తల పరిమల్ దాస్ సతీమణి ఇటీవల స్వర్గస్తులైయ్యారు. ఈ విషయాన్ని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాగజ్‌నగర్ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, మాజీ జడ్పిటిసి మౌల్‌కర్ లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్ ఉన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని డీఎం అండ్ హెచ్ ఓ రామకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్టిసి డిపో ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా వారి ప్రాణాలను కాపాడిన వారవుతారన్నారు. ఆర్టీసి ఆధ్వర్యంలో ఇలాంటి రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్బంగా డీఎం శ్రీధర్ మాట్లాడుతూ ఆర్టీసి ఎండి సజ్జన్నర్ ఆదేశాల మేరకు నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన వచ్చిందని తెలిపారు. రక్తదాన శిబిరంలో డిఎంతో పాటు పలువురు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిబ్బంది పూట్‌స్న మరియు జ్యూస్ అందజేశ్వారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రసన్న కుమార్, ఎస్‌టిఐ సరియా, ఏఎంఎఫ్ ఉదయ్, టీఐ3 భారతి, సెక్యూరిటి హెడ్‌కానిస్టేబుల్ ప్రభాకర్, గ్యారేజ్ సిబ్బంది, ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.

## మేరా బూత్ సబ్సే బజ్బూత్ సంవాద్

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల సుపరిపా లనపై నిర్వహించిన మేరా బూత్ సబ్సే మజ్బూత్ సంవాద్‌ను బీజేపి కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగిం చినట్లు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సేర్ల మురళి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో భాజపా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్ జిల్లా ఉపాధ్యాక్షులు మాటూరి జయరాజ్, బోన్ల శ్రీను బొజ్జ ఉదయ్‌కుమార్, బాలేష్, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



భారతదేశం అంతట ఆర్‌బీఐ విద్యార్థులకు మండలంలో ఉన్న బ్యాంక్ మేనేజర్ల తరపున క్విజ్ కాంపిటేషన్ ఎగ్జామ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో తలమడుగు మండలంలోని పలు గ్రామాల నుంచి విద్యార్థులు వచ్చి ఈ పోటీలలో పాల్గొన్నానరు. ఈ పోటీలలో జడ్పీహెచ్ఎస్ కజ్జర్ల మొదటి స్థానంలో నిలవగా , రెండవ స్థానంలో కుచలాపూర్, మూడో స్థానంలో దేవాపూర్ విద్యార్థులు నిలిచారు. మొదటి బహుమతి రూ.5వేలు, రెండో బహుమతి రూ.4వేలు, మూడో బహుమతి రూ.3వేలు, వాటితో పాటు సర్టికెట్లను తలమడుగు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ శ్రీకాంత్ అందజేశారరు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి నారాయణ, తలమడుగు ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి రవీందర్‌రెడ్డి, బరంపూర్ ప్రధానోపాధ్యాయులు మహేందర్‌యాదవ్, అజయ్, మురళీధర్, నవీన్‌యాదవ్, కిరణ్ ఆయా గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ, పరిశుభ్రత అంశాలపైన విద్యార్థిని, విద్యార్థులకు పోటీలు

మందమర్రి, ప్రభాతవార్త



స్వచ్చత పక్వాడను పురస్కరించుకుని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక సింగరేణి పాఠశాల విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, పర్యావరణం ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సింగరేణి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సుందర్‌రావు పాల్గొని విద్యార్థులకు స్వచ్చత, పరిసరాల, పరిశుభ్రతపై అవగాహనను కల్పించి, పరిశుభ్రత ముఖ్య భూమిక పోషిస్తుందని, మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్నట్లయితే మన ఆరోగ్యం కూడా బాగుటుందని, ప్రతి ఒక్కరూ తమ విధిగా తమ గృహాలను అదేవిధంగా మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తదుపరి విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి ఔదార్యం

తంగళపల్లి, ప్రభాతవార్త :

కటిక పేదరికంలో కిరాయి ఇంట్లో ఉన్న కుటుంబంలో నాడు తండ్రి సోమవారం రోజున తల్లిని కోల్పోయి ఇంటి పెద్ద దిక్కు అయిన ఇద్దరూ చనిపోవడంతో అన్నా చెల్లెలు అనాథలుగా మారిన సంఘటన తంగళపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ మేరకు అనాథలుగా మారిన అన్నా చెల్లెలు బత్తిని సాయికుమార్, గాయత్రిలకు సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి దహన సంస్కారాల నిమిత్తం, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకుల కొనుగోలు నిమిత్తం 1000 రూపాయలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ అధైర్యపడవద్దని, అండగా ఉంటామని, అన్నా చెల్లెల్లకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా సాయం అందించిన రమణారెడ్డిని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగల రాజు, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామాగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు బండి జగన్, వార్డు సభ్యులు రెడ్డి పర్శరాములు, క్యారం జగత్ కుమార్, మండల బిఆర్ఎస్ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నేరెళ్ల అనిల్‌గౌడ్, గంగ అజయ్‌రెడ్డి, తోకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని ఉమ్రి గ్రామంలోని ఆశ్రమ బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు కుడుమిత భూమిక, చలపతి దీపిక, సిడ్మకి స్వప్న, కనక అపర్ణలు పదో తరగతి పరీక్షల్లో స్కూల్ టాపర్‌గా నిలిచారు. ఈసందర్భంగా జిల్లా రాజ్ గోండ్ సేవా సమితి ప్రధాన కార్యదర్శి మెస్రం త్రయంబక్‌రావు మంగళవారం వారికి రూ.5000 ఆర్థిక బహుమతిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఇప్పటి పదో తరగతి విద్యార్థులు కూడా మంచిగా చదివి మార్కులు సంపాదించి ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## దేవేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్

ఉట్నూర్,ప్రభాతవార్త:



ఉట్నూర్ మండలానికి చెందిన దేవేందర్ రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్ మంగళవారం వారి ఇంటికి వెల్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రాజైవంత్‌రావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ ఉన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### -టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్

బెల్లంపల్లి, ప్రభాతవార్త




తమపై తప్పుడు ఆరోపనలు చేస్తే ఊరుకునేది లేదని టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్ హెచ్చరించారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్నేళ్ల క్రితం నిర్మాణం చేసిన ఓవర్ హెడ్ ట్యాంక్ పక్కన ఉన్న ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాల భవనాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు ఆక్రమణ కోసం కూట్చి వేయించారు. స్వచ్ఛంద సంస్థ నాయకురాలిగా ప్రచారం చేసుకుంటున్న దాసరి విజయ తమ పై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఆమె చేస్తున్న ఆరోపణలో ఏ మాత్రం నిజం లేదని ఆయన ఖండించారు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాన్ని బస్తి వాసుల ప్రయోజనం కోసం కమ్యూనిటీ హాల్‌ను స్థలంలో నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. కానీ ఆ స్థలాన్ని గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, శ్రవణ్ కలిసి కబ్జా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బస్తిలో ఉన్న స్థలాలను ఆక్రమించుకున్నట్లు ప్రచారం సాగిస్తున్నారని అన్నారు. ఆరోపనలో నిజం లేదని ఖండించారు. తప్పుడు ప్రచారం మానుకోకపోతే చట్టపరమైన చర్యలకు సిద్దం కావాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్వి శ్రేణులు అరుణ్, యూనిస్, చాణక్యలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఇంటి స్థలంలేని పాత్రికేయులకు స్థలం, ఇల్లు కల్పించాలి

### - జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త:



ఇంటి స్థలంలేని పాత్రికేయులకు స్థలం, ఇల్లు కల్పించాలని జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజల మధ్య వారధిగా పని చేస్తూ అందరిలో వెలుగు నింపేందుకు కృషి చేస్తున్న పాత్రికేయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలం లేని జర్నలిస్టులకు స్థలం కేటాయించి ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని గిరిజన జిల్లా లైవ్ అధ్యక్షుడు జాదవ్ మహేందర్ అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడారు. స్థలం లేని జర్నలిస్టులు గత కొన్ని సంవత్సరాలుగా విన్నవిస్తున్నారు. కానీ ఇప్పటి వరకు ఇండ్ల స్థలం ప్రభుత్వం కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఇండ్ల స్థలాలు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## చిన్నపాటి వర్షానికే ప్రయాణికులకు ఇబ్బందులు

### -దారి లేక అవస్థలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని వర్షం వస్తే రోడ్డు బురదమయవుతుంది. ఏదో దారి ఏతో కనుక్కోవడం చాలా కష్టం. భారీ వర్షం వస్తే రోడ్డంతా నీటిమయమవుతుంది. ఏదైనా నష్టం వాటిల్లితే అధికారులు వచ్చి పరిశీలించడం షరా మామూలుగా మారింది. సమస్య మాత్రం సమస్యగానే ఉంది. మండలంలోని కుంటల జలపాతానికి వెళ్లే భారీ వంతెన సక్రమంగా పనులు చేయకపోవడం, బిడ్జి పనులు అతి త్వరలో చేయనందున సైడ్ నుంచి వెళ్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారి లేనందున మొరం వేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్తూ జారీ పడుతున్నారు. చిన్నపాటి వర్షానికి ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దారిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్,ప్రభాతవార్త:



మండలంలోని బీర్సాయిపేట్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ కొడప అనసూయ సీతారాం కూతురు గత కొన్ని రోజుల క్రితం అనారో గ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో కో ఆప్షన్ రషీద్, ఎంపీటీసీ బలరాం ఉన్నారు.

## ముదిరాజ్ యువజన అధ్యక్షుడిగా మట్ట రాజ్ కుమార్

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండల ముదిరాజ్ యువజన అధ్యక్షుడిగా రత్నాపూర్ గ్రామానికి చెందిన మట్ట రాజ్ కుమార్ ను నియమిస్తున్నట్లు మంథని నియోజకవర్గ ముదిరాజ్ ఇంచార్జి అట్టెం రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ మండలానికి చెందిన ముదిరాజుల ఐక్యతను బలోపేతం చేస్తూ ఆర్థికంగా ఎదగడం కోసం ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను అర్హులైన వారికి అందేవిదంగా కృషి చేస్తానని తెలిపారు. అదేవిదంగా తనపై నమ్మకంతో తన నియామకానికి సహకరించిన రామగిరి మండలానికి చెందిన ముదిరాజ్ కుటుంబ సభ్యులకు దన్యవాదాలు తెలుపుతూ తనను నియమించినందుకు నియోజకవర్గ ముదిరాజ్ ఇంచార్జి అట్టెం రమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజ్ కుమార్ నియామకం పట్ల రత్నాపూర్ ముదిరాజులు హర్షం వ్యక్తం చేశారు.

## పలు అభివృద్ధి పనులకు మార్కెట్ కమిటీ పాలకవర్గం తీర్మాణం

మంథని - ప్రభాతవార్త



మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు పాలకవర్గ ం తీర్మాణం చేసింది. మంగళవారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా మార్కెట్ కమిటీ షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణానికి తీర్మాణం చేశారు. అదేవిదంగా మార్కెట్ కమిటీ కార్యలయంలో రెగ్యులర్ సిబ్బంది తోపాటు కార్యదర్శి లేకపోవటంతో పనులు జరగటం లేదని రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని తీర్మాణం చేశారు. మార్కెట్ యార్డులోని వరిధాన్యం కొనుగోలు సమయంలో రైతులు ఇబ్బందులు పడినను వారి ధాన్యాన్ని కొనుగోలు చేయటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, కార్యదర్శి సతీష్‌కుమార్, డైర్టర్లు గొబ్బూరి వంశీతో పాటు పలువురు పాల్గొ న్నారు.

## పదవీ విరమణ పొందనున్న జిఎం పిపి కార్పొరేట్‌కు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న జీఎం పిపి కార్పొరేట్ కె.కొండయ్యకు మంగళవారం సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఎ.మనోహర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందనున్న జిఎం పిపి కార్పొరేట కె.కొండయ్యకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ... జిఎం పిపి కార్పొరేటర్ కె.కొండయ్య సింగరేణిలో వివిధ హోదాల్లో సింగరేణి సంస్థకు సేవలందించారని, పదవీ విరమణ అనంతరం ఆయన శేష జీవితం కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో, ఆయురోగ్యాల నడుమ గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, అఫిషియేటింగ్ ఎస్‌ఓటూజిఎం, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ ముళీక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, ఫైనాన్స్ మెనేజర్ ధనలక్ష్మి భాయ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, ఎంవిటిసి మెనేజర్ రంగారెడ్డి, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు తదితరులున్నారు.

## కుల మతాలకు అతీతంగా పండుగలను జరుపుకోవాలి

మంథని - ప్రభాతవార్త



కుల మతాలకు అతీతంగా హిందు ముస్ ్లలు పండుగలను సంతోషంగా జరుపుకోవాలని మంథని సిఐ సతీష్ అన్నారు. మంగళవారం మంథని పోలీసుస్టేషన్‌లో బక్రీద్, తొలిఏకాదశి పండుగల నేపథ్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా్డుతూ తొలి ఏకాదశి, బక్రీద్ పండుగలు ఒకేసారి రావటంతో హిందు ముస్ ్లలు కుల మతాలకు అతీతంగా సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు లోనుకాకుండా వారి వారి కుటుంబసభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు. ఎక్కడైన ఇబ్బందులు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్, రాజి, గౌతమేశ్వర దేవాలయం చైర్మన్ మేడగోని రాజమౌళిగౌడ్, రెండు మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మంథని ఆర్టీసీ డిపో రక్తదానం శిబిరం

మంథని - ప్రభాతవార్త



టిఎస్ ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు మంథని ఆర్టీసీ డిపోలో మంగళవారం సిబ్బంది రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా రక్తదాన శిబి రాన్ని మంథని ఇం ఛార్జ్ తాహసీల్దార్ సిరిపురం గిరి ప్రారం భించారు. ఈ రక్త్దాన శిబిరంలో 50 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్‌బ్యాంకు సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెడెంట్ శంకర్, ట్రాఫిక్ ఇంఛార్జ్ ఏంజల్, గ్యారేజీ ఇంఛార్జ్ రామస్వామి, సెకూ ్యరిటీ ఇంఛార్జ్ సాగర్, సిబ్బంది కెకె రెడ్డి, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా రక్తదానం చేసిన వారికి స్థానిక హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ పండ్లు పంపిణీ చేశారు.

## విద్యా మహాసభలను విజయవంతం చేసుకుందాం

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని ప్రభుత్వ హైస్కూల్ ఏర్పాటై 121 సంవత్సరాలు పూర్తి



చేసుకున్న సందర్బంగా నిర్వహించబోయే విద్యా మహాసభలను అందరం కలసికట్టుగా విజయవంతం చేసుకోవాలని మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి అన్నారు. మంగళవారం మల్లెపల్లి గ్రామ శివారులోని మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు సిబ్బందితో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యా మహోత్సవాలకు అందరు సంపూర్ణంగా సహకరించాలని ఆయన కోరారు. 1903-04లో ప్రారంభమైన ప్రభుత్వ విద్య 2023-24 విద్యాసంవత్సరానికి 121 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక విద్యాసంస్థలు పాల్గొనేవిధంగా కార్యచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. రానున్న దసరా, దీపావళి మధ్యలో విద్యా మహోత్సవాలు నిర్వహించకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్బంగా అపూర్వ సంచిక అవిష్కరణ చేయనున్నామని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ తాహెర్, ఉత్సవాల సమన్వయ కర్త బుచ్చన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యావాలంటీర్‌ను కేటాయించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పాఠశాలలో గెజిటెడ్ హెడ్మాస్టర్ లేనటువంటి పాఠశాలలో విద్యావాలంటర్లనలను నియమించాలని ఇంచార్జి హెచ్ఎం బోయన్న నారాయణ అన్నారు. మంగళవారం విద్యావాలంటర్లనలను నియమించాలని డిఈవో రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ గెజిటెడ్ హెడ్మాస్టర్ లేనటువంటి పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయులను ఇంచార్జి హెచ్ఎంలగా నియమించడం జరిగిందన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులగా ఉండి ఐదు పరీయడ్లు బోధించడం అనేది ఇబ్బందికరంగా ఉంటుందని అన్నారు. కొంత మంది ఉపాధ్యాయులకైతే ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం ఇంచార్జిలుగా పని చేస్తూ ఉన్నారని అన్నారు. విద్యావాలంటరీ కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వెంకటేశ్వర్లు, రమేష్, మహేంద్ర, చంద్ర శంకరనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో క్విజ్ పోటీల నిర్వహణ

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



భారత రిజర్వ్‌బ్యాంక్ ఆదేశాల మేరకు స్టేట్‌బ్యాంక్ఆఫ్‌ఇండియా లీడ్ బ్యాంక్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అఖిల భారత స్థాయి ఆర్థిక అక్షరాస్యత 2023 క్విజ్ పోటీలను ఇల్లందకుంట జెడ్‌పిహెచ్ఎస్‌లో మంగళవారం నిర్వహించామని విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ క్విజ్ పోటీలో ఇల్లందకుంట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, టీఎస్ మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతీబాపులే రెసిడెన్షియల్ పాఠశాల, కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి మొత్తం 20 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీలో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల హుజురాబాద్ విద్యార్థులు పి.వైష్ణవి, ఆర్.రిషితలు ప్రథమ స్థానం పొందగా టేకుర్తి మోడల్ స్కూల్ విద్యార్థులు కె.విగ్నేష్, డి.ప్రవీణ్, ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిసేడు విద్యార్థులు ఆర్.రిత్విక్, ఏ.హాసినిలు తృతీయ స్థానం పొందారన్నారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు రూ.5000, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ.4000, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు రూ.3000 నగదు పురస్కారాన్ని వారి సేవింగ్ అకౌంట్స్‌కు జమ చేయనున్నట్లు ఎస్‌బిఐ ఇల్లందకుంట బ్రాంచ్ మేనేజర్ గణష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్‌బ్యాంక్ఆఫ్‌ఇండియా ఇల్లందకుంట బ్రాంచ్ మేనేజర్ గణేష్ నేతృత్వం వహించగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడిపల్లి ప్రధానోపాధ్యాయులు కె.శ్రీధర్, స్థానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సాంబయ్య, ఆంగ్ల ఉపాధ్యాయులు కొండ సత్యం, మండలంలోని 10 ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్‌పి పరమేశ్వర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పండగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

ప్రశాంతమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని సిఐ జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా అన్ని మతాలకు చెందిన కుల పెద్దలతో మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రానున్న బక్రీద్ పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఒక మతాన్ని మరొక మతం వారు కించ పరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించిన కేసులు నమోదు చేస్తామని అన్నారు. కుర్బాన్ సందర్భంగా ఎవరూ కూడా ఆవులను కోయవద్దని పెద్దలు తీర్మాణం చేసి సిఐకి పత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో ఎస్ఐ విజయేందర్; పలు సంఘాలకు చెందిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సంబరాలు

తిమ్మాపూర్, ప్రభాతవార్త.

మండల పరిధిలోని ఎల్ఎండి కాలనీలో గల శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం మెకానికల్, సీ.యస్ .ఈ విభాగాల ఆధ్వర్యంలో వీడ్కోలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కళాశాల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి హాజరైన కర్ర నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిత్య చైతన్య అజ్ఞానాన్ని చెరిపేస్తూ విజ్ఞాన సముపార్జన చేసిన వారందరికి జీవన సాఫల్య సిద్ది అభిస్తుందని అన్నారు.

# నిర్మల్ జిల్లాలో పఠనోత్సవం కార్యక్రమం ప్రారంభం

నిర్మల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని సోన్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల గంజాల్, ప్రాథమిక పాఠశాల సోన్, ప్రాథమిక, ఉన్నత పాఠశాల కడ్తాల్, లక్ష్మణచాంద మండలంలోని కేజీబీవీ పాఠశాలలను రాష్ట్ర పరిశీలకులు పోరెడ్డి అశోక్, ప్రతాప్, నారాయణ వర్మ, నాగుల రవిగౌడ్, జిల్లా కో ఆర్డినేటర్ నర్సయ్య, మండల విద్యాధికారి కె.శంకర్, సోన్ మండల నోడల్ అధికారి తొడిశెట్టి పరమేశ్వర్, సందర్శించి పఠనోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారకు. ఈ సందర్భంగా పోరెడ్డి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పఠనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి, ఈ సంవత్సరం పిల్లల్లో ధారాళంగా చదివే విధంగా చదివిన దానిని అర్థం చేసుకుని రాసేవిధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనాభ్యాస సామాగ్రి. రూమ్‌టూ రీడ్ వారు ఇచ్చిన పుస్తకాలను పిల్లలచే



చది వించారు. ఉపాధ్యాయులు పిల్లల్ని మూడు గ్రూపులుగా విభజించి సామూహిక అభ్యసనం జట్టు అభ్యసనం అదేవిధంగా వ్యక్తిగత అభ్యసనం జరిగే విధంగా చూడాలని ఉపాధ్యాయులు కోరారు. పిల్లలందరూ గ్రంథాలయ పుస్తకాలను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యా యులు వారు బోధిస్తున్న సమయంలో పది నిమిషాలు చదవడానికి పిల్లలతో చది వించడానికి సమయం కేటాయించాలని కోరారు. జట్లుగా చేసి పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా పుస్తకాలను ఇచ్చి చదువుకునేలా చేయాలన్నారు. పిల్లలు ఇంటి వద్ద కూడా గ్రంథాలయ పుస్తకాలను వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు మహేంధర్, రమేష్‌బాబు, సురేంధర్, నవిత, రూంటూ రీడ్ జిల్లా ఇంచార్జి రవి, కో



ఆర్డినేటర్ గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా విశ్వాసం చూరగొన్న బీజేపీ మోడీ ప్రభుత్వం

**-తొమ్మిది ఏండ్ల ప్రధాని మోడీ సూపరిపాలనకు ప్రజల సంపూర్ణ మద్దతు**

**-బీజేపీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల రత్నాకర్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వ తొమ్మిదేండ్ల పాలనతో ప్రజల విశ్వాసం చూరగొన్నదని, ప్రధాని మోడీ సుపరిపాలన ప్రజలంతా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల రత్నాకర్‌రెడ్డి, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ తెలిపారు. మహాజన్ సంపర్క్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా తొమ్మిదేండ్లలో బీజేపీ మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సుపరి పాలనను తెలియ జేయ డానికి చేపట్టిన ఇంటింటికీ బీజేపీ ప్రోగ్రాంని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల రత్నాకర్‌రెడ్డితో పాటు దశరథ్ తలమడుగు మండలం లోని తలమడుగు, సాయిలింగి, సుంకిడి, ఉమ్డం గ్రామాల పోలింగ్ బూత్‌లలో ఇంటిఇంటిం ప్రచారం నిర్వహించారు. పోలింగ్ బూత్ పరిధిలోని గడపగడపకు వెళ్లి మోడీ ప్రభుత్వ తొమ్మిది ఏండ్ల పాలన ప్రగతికి సంబంధించిన కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ మోడీ ప్రభుత్వం దేశ హితం కోసం అనుక్షణం ఆలోచన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాదాపు 5లక్షల కోట్ల నిధులు వెచ్చించిందన్నారు.



ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. అన్ని రంగాలను బలోపేతం చేయడానికి తగిన ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. అందుకే ఇంటింటికి బీజేపీ ప్రోగ్రాం ద్వారా గడపగడపకు వెళ్లి ప్రజలను కలుసుకుంటే బీజేపీ మోడీ ప్రభు త్వ తొమ్మిది సుపరిపాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భువనగిరి స్వామి, కిరణ్, ధనంజయ్, మనోహర్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రభాష్, రవి, కైలాష్, నవీన్, అశోక్, నరేందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# వైద్య సేవల తీరుపై ఢిల్లీ బృందం అధికారుల ఆరా

జైనూర్ ,ప్రభాతవార్త :



వైద్య ఆరోగ్యశాఖ ఎస్క్యూయుఏఎస్ ఢిల్లీ బృందం అధికారులు రాజేశ్వర్ డబర్వార్, సౌమిత్ర హల్దర్‌లు మంగళవారం మధ్యాహ్నం జైనూర్ మండలంలోని ఉషగాం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు కార్యక్రమాల గురించి పరిశీలించారు. అనంతరం వైద్య ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసిన మండలంలో అమలవుతున్న కార్యక్రమాలు, వైద్యులు, సేవలు తదితర అంశాలపై చర్చించారు. అసుపత్రి గదులలోని పరిశీలించి సేవల వివరాలను ఆరా తీశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బండి రాజు, రాథోడ్ శ్రీనిఆవస్, మలేరియా శ్రూఖ యూనిట్ అధికారి గణేష్, జాదవ్, హెచ్ఈఓ రమేష్ హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి కుమారి, హెల్త్ అసిసెనంట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా చేపట్టాలి

**-అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బాల కార్మికుల, వీధి బాలలు, యాచకులు, అక్రమ రవాణాకు గురైన పిల్లలను రక్షించడం లక్ష్యంతో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్ర మానికి జిల్లా పోలీసు శాఖ నిర్వ హించారు. ఈసంద ర్భంగా అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావు అధ్యక్షతన పోలీసు ఆఫీస్‌లో ప్రతి సంవత్సరం 2సార్లు జరిగేటటువంటి ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి ముందస్తుగా బాల కార్మికుల రక్షణపై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్‌రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ వెంకటస్వామి, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డీసీపీఓ రాజేంద్రప్రసాద్, లేబర్ డిపార్ట్‌మెంట్ నుంచి జగదీశ్‌రెడ్డి, జి. వినోద్, రాజలింగు, అలాగే ఎడ్యుకేషనన డిపార్ట్మెంట్ నుంచి ఏటీడీఓ సౌజన్య, చైల్డ్ లైన్ 1098 టీం, మహిత స్వచ్చంద ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. ఈసమావేశంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్ మాట్లాడారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ పకడ్బందీగా జరిపి దొరికినటువంటి పిల్లలను వారికి కౌన్సెలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పజెప్పి వారిని స్కూల్‌లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం లేబర్ ఆఫీసర్ రాజలింగు మాట్లాడారు. ప్రతి కూడలితో పాటు ప్రతి గ్రామంలో ప్రతి ఎక్కడ కూడా చైల్డ్ లేబర్ లేకుండా చూసుకోవాలని, అలాగే ప్రతి షాప్‌లో స్టిక్కర్స్ పేస్ట్ చేసి షాప్ ఓనర్ ద్వారా మా షాప్‌లో పిల్లలను పనిలో పెట్టుకోనని వారి ద్వారా సైన్ చేపించాలని చెప్పారు.

# డిజిటల్ బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు అవగాహన

జైనథ్, ప్రభాతవార్త:



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ప్రోత్సహించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 14 నుంచి ప్రారంభించింది. డిజిటల్ బ్యాంకింగ్ సేవలను సురక్షిత పద్ధతిలో ఎలా వినియోగించుకోవాలన్న అంశాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు జైనథ్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మండల స్థాయి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలో మొదటి బహుమతి జైనథ్ పాఠశాలు గెలుపొందగా వారికి ప్రశంస పత్రంతో పాటు రూ.5వేలు నగదును అందించారు. అదేవిధంగా రెండో బహుమతి ఆదర్శ పాఠశాల జైనథ్ గెలుపొందగా విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు రూ.4వేలు నగదును అందించారు. మూడో బహుమతి గూడా పాఠశాలకు చెందిన విద్యార్థులు గెలుపొందగా వారికి రూ.3వేలు నగదును అందించారు. ఈసందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జితేంద్ర మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీలు ఎలా నిర్వహించాలో దేశమంతటా ఇలాంటి కార్యక్రమాలను ఆర్‌బీఐ నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లస్మన్న, క్విజ్ కాంపిటీషన్ ఇన్విజిలేటర్ రమేశ్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెంకటి, పీఈటీ దయానంద్‌రెడ్డి, వివిధ మండలాల నుంచి వచ్చిన పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు

ముధోల్, ప్రభాతవార్త :



బక్రీద్ పండుగ సందర్భంగా గోవులను తరలించకుండా అడ్డుకునేందుకు తానూర్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. మండలానికి మహారాష్ట్ర సరిహద్దు కావడంతో గోవులను తరలించే అవకాశం ఉన్నందన మండలంలోని జవులా(బి), వడ్గాం, మొగిలి, ఝరి తాండలలో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా గోవులను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# హడావిడిగా నిర్మించి.. నిరుపయోగంగా వదిలేశారు..!!

**- నెలలు గడుస్తున్నా రెంటుకు నోచుకోని రూమ్‌లు**

**- పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు**

కుభీర్, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కుభీర్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఆర్ అండ్‌బి రోడ్డుకుని ఆనుకుని నిర్మించిన షటర్ రూమ్‌లు రెంటుకు నోచుకోవడం లేదు. గత ఆరు నెలల కింద మార్కెట్ నిధులతో నిర్మించిన షటర్ రూమ్‌లు అధికారుల నిర్లక్ష్యంతో రెంటుకు నోచుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు జరిగే సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ హడావిడిగా పనులు చేసి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డితో రూములు ప్రారంభోత్సవం చేయించారు. రూములకఉ ప్రారంభోత్సవం చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు రూములను వ్యాపారస్థులకు రెంటుకు ఇవ్వడం లేదు. వ్యవసాయ మార్కెట్ అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి లక్షలు పెట్టి నిర్మించిన షెటర్ రూములను వ్యాపారస్థులకు రెంటుకు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా సంబంధిత అధికారిని ప్రశ్నించగా సంబంధిత కాంట్రాక్టర్ మార్కెట్‌కు రోమన్ హ్యాండ్ వర్క్ చేయకపోవడం వల్లే రెంటుకు ఇవ్వలేకపోయామని తెలిపారరు. త్వరలోనే వ్యాపారస్థులకు రెంటుకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.